# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 352 పేజీలు - 6 సోమవారం 11 నవంబర్ 2024


## మూసీలో పారాల్సింది మురికి నీరు కాదు తాగే నీరు:ఈటల

**తొలి అక్షరం/హైదరాబాద్:నవంబర్ 10 :**మూసీ ప్రక్షాళనకు బిజెపి వ్యతిరేకం కాదని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. కానీ మూసీలో పారాల్సింది మురికి నీరు కాదు, తాగే నీరు పారాలని తాము కోరుకుంటున్నామని తెలిపారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలోని భావన కాలనీలో ఆదివారం బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూసీ ప్రక్షాళనను తాము ఎప్పుడూ వ్యతిరేకించలేదని అన్నారు. ఇల్లు కూలగొట్టి పెద్దలకు, కార్పొరేట్ కంపెనీలకు ఆ భూములు కట్టబెట్టే ఆలోచనను మేము వ్యతిరేకిస్తున్నామని అన్నారు. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి హోదాని మరిచి ప్రజల మీద దాడి చేసే ప్రయత్నం చేస్తున్నారని, అలాంటి విషయాల్లో ప్రజల తరఫున తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.



## పాలమూరు జిల్లా అభివృద్ధిని అడ్డుకోవద్దు: సీఎం రేవంత్

**తొలి అక్షరం/పాలమూరు,నవంబర్ 10 :** కేసీఆర్‌ను పాలమూరు ప్రజలు పార్లమెంట్‌కు పంపితే.. పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్ మహబూబ్ నగర్ జిల్లాకు ఏం చేశారని సిఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయలేదని, పరిశ్రమలు రాలేదని.. దాంతో జిల్లాలో వలసలు కొనసాగుతున్నాయన్నారు. మహబూబ్ నగర్‌లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. సీఎం వెంట మంత్రులు కోమటిరెడ్డి, దామోదర రాజనర్సింహ ఉన్నారు. కురుమూర్తి స్వామిని దర్శించుకున్న అనంతరం ఆలయం వద్ద రూ.110 కోట్ల అంచనాతో ఘాట్‌రోడ్డు ఎలివేటెడ్ కారిడార్‌కు సీఎం రేవంత్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తుంటే కొందరు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.“అధికారంలో ఉన్నప్పుడు మీ నియోజకవర్గాలకు నిధులు తీసుకుపోయినప్పుడు మేం అడ్డుపడలేదు. ఇప్పుడు మాకు అవకాశం వచ్చింది. మా జిల్లా అభివృద్ధిని అడ్డుకోవద్దు. ఒకవేళ అడ్డుపడితే మహబూబ్ నగర్ జిల్లా ప్రజలు మిమ్మల్ని క్షమించరు. నాపై కోపం ఉంటే వేరే రకంగా రాజకీయంగా కక్ష్య తీర్చుకోండి. ప్రాజెక్టులు వేగంగా పూర్తయ్యేలా ప్రయత్నాలు చేస్తున్నాం. ప్రతినెలా జిల్లా ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహిస్తున్నాం. త్వరలోనే మక్తల్, నారాయణ్ పేట్, కొడంగల్ ప్రాజెక్టు పనులు ప్రారంభమవుతాయి. అపర భగీరథ ప్రయత్నాన్ని అడ్డుకునేందుకు కొంతమంది దుర్మార్గులు కుట్రలు చేస్తున్నారు. వలసలు ఆపాలని నేను ప్రయత్నిస్తుంటే అడ్డుకుంటున్నారు: అని సీఎం రేవంత్ దుయ్యబట్టారు.

# ప్రజాధనం లూటీని సహించం.. దోపిడీ చేస్తే జైలే గతి:ప్రధాని మోదీ



**తొలి అక్షరం/రాంచీ:నవంబర్ 10 :** ప్రజా ధనాన్ని దోచుకుంటే తాము సహించబోమని.. ఎవరైనా దోపిడీకి పాల్పడితే జైలు జీవితం గడపాల్సి ఉంటుందని ప్రధాని మోదీ హెచ్చరించారు. ఝార?ండ్‌లోని గుమ్లాలో నిర్వహి ంచిన ఎన్నికల ప్రచార ర్యాలీలో పాల్గొన్న ఆయన మాటా ్లడారు.“ఆదివాసీలు ఎంతగానో ఆరాధించే బిర్సా ముండా గౌరవార్థం నవంబరు 15 నుంచి జన్‌జాతీయ గౌరవ్ వర్ష్ పేరిట ఏడాది పాటు వేడుకలు నిర్వహిస్తాం. ఆదివాసీలు ఉన్నత పదవుల్లో ఉండటాన్ని సహించలేని కాంగ్రెస్.. రాష్ట్ర పతి ద్రౌపదీ ముర్మూ, మాజీ సీఎం చంపయీ సోరెన్‌లను అవమానించింది. దేశ వ్యాప్తంగా 7వేల ఆదివాసీ గ్రామాల అభివృద్ధి కోసం కేంద్రం రూ.80వేల కోట్లు ఖర్చు చేస్తోంది. ఓబీసీ - ఎస్సీ-ఎస్టీల ఐక్యతను విచ్ఛిన్నం చేసేందుకు, రిజర్వేషన్లను లాక్కొనేందుకు కాంగ్రెస్ చూస్తోంది. ఆదివాసీల ఐక్యతను నిర్వీర్యం చేసే అజెండాతో ఒక ఎస్టీ వర్గాన్ని మరో ఎస్టీ వర్గానికి వ్యతిరేకంగా నిలబెట్టింది” అని విరుచుకుపడ్డారు.“జేఎంఎం సారథ్యంలోని సంకీర్ణ ప్రభుత్వ పాలనలో ఇసుక, అటవీ సంపద, నీటి వనరుల దోపిడీతో పాటు జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు జారీకి సైతం లంచం వసూలు చేస్తున్నారు. ప్రజా ధనాన్ని దోచుకుంటే మోదీ సర్కార్ సహించదు. దోపిడీకి పాల్పడితే జైలు జీవితం గడపాల్సి ఉంటుంది. ఝార?ండ్‌కు రాబోయే 25 ఏళ్లకు వచ్చే ఐదేళ్లే ఎంతో కీలకం. అందువల్ల ప్రజలు వేసే ఓటు రాష్ట్రాభివృద్ధికి దోహదం చేస్తుంది” అని అన్నారు. **“మహారాష్ట్రను కాంగ్రెస్ ఏటీఎం కానివ్వం”** జమ్మూకశ్మీర్ అసెంబ్లీ జరిగిన గందరగోళాన్ని ప్రస్తావించారు. “ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కొన్ని రోజుల్లో కాంగ్రెస్ దాని మిత్రపక్షాలు అసలు రూపాన్ని బయట పెట్టాయి. ఆర్టికల్ 370ని పునరుద్ధరించాలని కోరుతు న్నాయి. జేఎంఎం కూడా దీనికి మద్దతు తెలిపింది. దళితు లు, వెనకబడిన తరగతుల వారిని రాజ్యాంగం నుంచి దూ రం చేసేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయి. హస్తం పార్టీ చేస్తున్న తప్పుల్ని మీరు అంగీకరిస్తారా..?” అని ప్రశ్నిం చారు. కాగా.. నవంబరు 13, 20 తేదీల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. 23న ఫలితాలు వెలువడనున్నాయి.



# బీసీ డిక్లరేషన్ పేరుతో బలహీన వర్గాలకు వెన్నుపోటు!

- ఉన్న పథకాలకే పాతర పారవేసిన ప్రభుత్వం
- పొంగులేటికి బాంబుల మంత్రిత్వ శాఖ ఇవ్వాలి
- హనుమకొండలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**తొలి అక్షరం/హనుమకొండ,నవంబర్ 10 :** బీసీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ బలహీన వర్గాలకు బలమైన వెన్నుపోటు పొడిచిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఆదివారం కేటీఆర్ హనుమకొండ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కులగణన చేపడుతామంటున్న కాంగ్రెస్ నాయకులను బీసీలకు ఇచ్చిన హామీలపై నిలదీయాలని పిలుపునిచ్చారు. ఉన్న పథకాలకే పారవేసిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మరోసారి మోసం చేసేందుకే కొత్త నాటకం ఆడుతున్నదని అన్నారు. బీసీ డిక్లరేషన్ ఇచ్చి ఒక సంవత్సరం పూర్తయినా ఇప్పటిదాకా ఒక్క అడుగు ముందుకు పడలేదని, బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా వైఫల్యం చెందిందని, హామీలు ఇచ్చి ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత మోసం చేసిన రేవంత్, బీసీ బిడ్డలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీ కుల గణన చేయాల్సిందేనని, 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చినంకనే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని ప్రభుత్వాన్ని నిలదీయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం పైన నమ్మకం లేకనే కులగణనకు వెళ్లిన అధికారులను

వివరాలు 2లో

## విద్వేషాలను రగిలించే వారికి దేశాన్ని ఇవ్వకూడదు

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క




## బిల్డప్ బాబు వేషాలెన్నో: వైఎస్ జగన్

- చంద్రబాబు పబ్లిసిటీ స్టంట్‌పై వైఎస్ జగన్ ఫైర్
- మాయ చేయడం, మభ్యపెట్టడం, మోసం చేయడం చంద్రబాబు నైజం
- చంద్రబాబు బిల్డప్.. ఎల్లో మీడియా డప్పాలు..
- సీప్లేన్ పర్యటన కూడా చంద్రబాబు వేషాల్లో ఒకటి
- ఎన్ని వేషాలు వేయాలో? అన్ని వేషాలు వేస్తాడు




## కులగణనకు బీజేపీ వ్యతిరేకం కాదు.. బండి సంజయ్ ప్రకటన



**తొలి అక్షరం/హనుమకొండ,నవంబర్ 10 :** కులగణనకు బీజేపీ వ్యతిరేకం కాదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రకటించారు. ఆదివారం హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రంగయ్యపల్లిలో బండి సంజయ్ పర్యటించారు.ఇటీవల పిడుగుపడి ఇల్లు దగ్ధమైన కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా అక్కడ మీడియాతో మాట్లాడారు. కులగణనకు బీజేపీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధిపై తమకు, ప్రజలకు నమ్మకం లేదని అన్నారు. ఎక్కడికి వెళ్లినా ప్రజలు కాంగ్రెస్‌ను వ్యతిరేకిస్తున్నారని తెలిపారు.ఆరు గ్యారంటీలు ఎక్కడ అని ప్రశ్నిస్తున్నట్లు చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో కులగణన చేశారని.. మళ్లీ చేయాల్సిన అవసరం లేదని అన్నారు. గతంలో చేసిన సర్వేలోనే పూర్తి వివరాలు ఉన్నాయని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన సమగ్ర సర్వే రిపోర్ట్ ఈ ప్రభుత్వానికి అందలేదా? అని బండి సంజయ్ అడిగారు. ఈ ప్రభుత్వానికి నివేదక అందకపోతే కేసీఆర్ ఆస్తులను జప్తు చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాదు.. గత ఎన్నికల ప్రచారంలో రైతులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## మహారాష్ట్ర: ‘అధికారంలోకి వచ్చాక కులగణన నిర్వహిస్తాం’..

- ఎంవీఏ మేనిఫెస్టో విడుదల




**తొలి అక్షరం/ముంబై: నవంబర్ 10:** మహారాష్ట్ర ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆదివారం మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ) ఉమ్మడి మేనిఫెస్టోను విడుదల చేశారు.ఐదు హామీల మేనిఫెస్టోను కూటమి నేతలు ప్రకటించారు. కుల ప్రాతిపదికన జనాభా గణన నిర్వహించి.. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని తొలగిస్తామని ఈ సందర్భంగా ఎంవీఏ హామీ ఇచ్చింది.కాంగ్రెస్, ఉద్ధవ్ ఠాక్రే.. శివసేన (యూబీటీ), శరద్ పవార్.. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ-ఎస్పీ) కూటమి.. రాష్ట్ర సామాజిక-ఆర్థిక అంశాలను ప్రభావితం చేసే కీలక సమస్యలను పరిష్కరిస్తామని మేనిఫెస్టోలో హామీలు పొందుపర్చింది. ఈ కార్యక్రమంలో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ-ఎస్పీ) నేత సుప్రియా సూలే, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, మహారాష్ట్ర కాంగ్రెస్ ఎన్నికల ఇన్‌ఛార్జ్ రమేష్ చెన్నితాల, రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ నానా పటోలే, శివసేన (యూబీటీ) నాయకులు సంజయ్ రౌత్, అరవింద్ సావంత్ పాల్గొన్నారు.**మేనిఫెస్టోలోని కీలక హామీలు ఇవే..** 1. మహాలక్ష్మి పథకం కింద మహారాష్ట్రలోని మహిళలకు నెలవారీ రూ. 3,000 ఆర్థిక సహాయం, ఉచిత బస్సు ప్రయాణం. 2.సకాలంలో రుణాలు చెల్లించిన రైతులకు ఒక్కొక్కరికి రూ.50,000 అందజేత 3.అణగారిన వర్గాలకు అవకాశాలను పెంచడానికి కుల ఆధారిత జనాభా గణనను నిర్వహించి, రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని తొలగించటం. 4. ఉద్యోగాలు కోరే యువతకు నెలకు రూ.4000 స్టైఫండ్. 5. రాజస్థాన్‌లో అశోక్ గెహ్లాట్ ప్రారంభించిన రూ. 25 లక్షల ఆరోగ్య బీమా పథకం మహారాష్ట్రలో ఉచిత మందులతో పాటు అమలు.ఇక.. మొత్తం 288

వివరాలు 2లో

## సమాచారం గోప్యంగా ఉంచుతాం: మంత్రి పొన్నం భరోసా



**తొలి అక్షరం/హుస్నాబాద్,నవంబర్ 10:**హుస్నాబాద్‌లో కులగణన, సమగ్ర కుటుంబ సర్వేను మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 87 వేల మంది ఎన్యుమరేటర్లతో సర్వే కొనసాగుతోందని అన్నారు. సర్వే వల్ల సంక్షేమ పథకాల్లో కోత ఉండదని స్పష్టం చేశారు. సర్వేలో వెల్లడించిన సమాచారం మొత్తం గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. అన్ని రకాల అసమానతలను తొలగించేందుకు, కులాల జనాభా తెలుసుకునేందుకు సర్వే చేస్తున్నట్లు తెలిపారు. కాగా, రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 6వ తేదీ నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈనెల 30 వరకు కార్యక్రమం నిర్వహించనున్నారు. ఒక్కో ఎన్యూమరేటర్ 150 నుంచి 175 ఇళ్ల దాకా కేటాయించారు. కుటుంబ వ్యక్తిగత వివరాలను ఎన్యూమరేటర్లు సేకరిస్తున్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రతి కుటుంబంలోని సభ్యులందరి సమగ్ర వివరాలను నమోదు చేస్తున్నారు.

## సీఎం రేవంత్ మహారాష్ట్రలో చెప్పినవన్నీ అబద్ధాలే: హరీశ్‌రావు




**తొలి అక్షరం/హైదరాబాద్:నవంబర్ 10 :**హామీల అమలుపై బహిరంగ చర్చకు సిద్ధమా అని సీఎం రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు సవాల్ విసిరారు. ఆదివారం(నవంబర్ 10) తెలంగాణభవన్‌లో హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. 'మహారాష్ట్రలో కూడా సీఎం రేవంత్ అబద్ధాలాడుతున్నారు. తెలంగాణలో ఏ ఒక్క రైతుకైనా బోనస్ వచ్చిందా. రైతుబంధు ఇవ్వడం లేదని రేవంత్‌రెడ్డి మహా రాష్ట్రలో ఎందుకు చెప్పడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలో ఎన్ని ఉద్యోగాలిచ్చిందో చెప్పాలి. రేవంత్‌రెడ్డి గోబెల్స్ ప్రచారం చేస్తు న్నాడు. తెలంగాణలో 40 లక్షల మందికి రుణమాఫీ అయి ందని చెప్పుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఇళ్లు కట్టలే దు. ఉన్న ఇళ్లు కూలగొట్టింది'అని హరీశ్‌రావు విమర్శించారు.

## తెలంగాణలో గ్రూప్-3 పరీక్షల హాల్ టికెట్లు విడుదల

**తొలి అక్షరం/హైదరాబాద్:నవంబర్ 10 :** తెలంగాణలో గ్రూప్-3 పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లను టీజీపీఎస్సీ విడుదల చేసింది. ఈ నెల 17, 18 తేదీల్లో పరీక్ష నిర్వహించనున్నారు. ఈ నెల 17న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్-1 పరీక్ష జరగనుంది. అదే రోజు మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2 పరీక్ష నిర్వహిస్తారు. 18న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్-3 పరీక్ష ఉండనుంది. ఈ పోస్టులకు 5.36 లక్షల మందికిపైగా దరఖాస్తు చేసుకున్నారు. ఉదయం జరిగే పరీక్షలకు 9.30 తర్వాత, మధ్యాహ్నం జరిగే పరీక్షకు 2.30 అనంతరం పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించబోమని ఇటీవల టీజీపీఎస్సీ స్పష్టం చేసింది. అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న హాల్‌టికెట్ కాపీని భద్రంగా పెట్టుకోవాలని, తొలిరోజు పేపర్-1 పరీక్షకు హాజరైన హాల్‌టికెట్‌ను మిగతా పరీక్షలకు ఉపయో గించాలని పేర్కొంది. ప్రశ్నపత్రాలు, హాల్‌టికెట్లను నియామక ప్రక్రియ ముగిసేవరకు భద్రంగా పెట్టుకోవాలని సూచించింది.

## మహారాష్ట్ర: 'అధికారంలోకి వచ్చాక కులగణన నిర్వహిస్తాం'..

(మొదటి పేజీ తరువాయి)

స్థానాలున్న మహారాష్ట్ర అసెంబ్లీకి నవంబర్ 20న పోలింగ్ జరగనుంది. ఇక.. ఫలితాలు నవంబర్ 23న వెలువడనున్నాయి. మహారాష్ట్ర బీజేపీ మేనిఫెస్టో విడుదల.. కీలక హామీలివే..




# బీసీ డిక్లరేషన్ పేరుతో బలహీన వర్గాలకు వెన్నుపోటు!

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలు ప్రశ్నిస్తున్నారని, ఇచ్చిన హామీలను రేవంత్ ఎందుకు అమలు చేయడం లేదంటూ ఇంటికి వచ్చిన ప్రభుత్వాధికారులను ప్రశ్నించాలన్నారు. ప్రభుత్వ విధానాల పైన ప్రజలకు ప్రశ్నించే హక్కు ఉంటుందని,ప్రజలను ఒప్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు. 60 ఏళ్ల పాటు బీసీలకు అన్యాయం చేసిన పార్టీ కాంగ్రెస్ అని, 60 ఏళ్లలో కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ కూడా ఏర్పాటు చేయలేని దరిద్రపు చరిత్ర కాంగ్రెస్ కు ఉందని, నేడు ఆ పార్టీ మోసపూరిత మాటలు ప్రజలు నమ్మబోరని అన్నారు. కాగా ఇటీవల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి త్వరలో ఆటం బాంబులు పేలుతాయని చెప్పిన విషయమై ప్రశ్నిం చగా..? ఏ బాంబులు పేల్చుతాడో చూస్తామని, పొంగు లేటికి ఆటం బాంబుల మంత్రిత్వ శాఖ అప్పగించాలని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో శాసనమండలి బీఆర్ఎస్ సభా పక్ష నాయకులు సిరికొండ మధుసూదనా చారి, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు,ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గంద్ర వెంకట రమణా రెడ్డి, నన్నపునేని నరేందర్, తాటికొ ండ రాజయ్య, శంకర్ నాయక్ పాల్గొన్నారు.

# విద్వేషాలను రగిలించే వారికి దేశాన్ని ఇవ్వకూడదు

**● డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**తొలి అక్షరం/రాంఘర్ ,నవంబర్ 10 :**అదానీ, అంబానీల దోపిడీ వ్యవస్థకు చెక్ పెట్టాల్సిన అవసరం ఉన్నదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. జార?ండ్ రాష్ట్రం రాంఘర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ మీటింగ్‌లో ఆయన ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. అదానీ, అంబానీ వంటి కొద్దిమంది క్రోనీ క్యాపిటలిస్ట్ నుంచి జార?ండ్‌కు విముక్తి కల్పించాలని కోరారు. ఇండియా కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు. ఏఐసీసీ అగ్రనేత మల్లిఖార్జున ఖర్గే నాయకత్వంలో రాహుల్ గాంధీ కాశ్మీర్ నుండి కన్యాకుమారి దాకా జోడో యాత్ర చేసి దేశంలోని ప్రజాస్వామిక శక్తులను ఏకం చేశారని అన్నారు. విద్వేషాలను రగిలించే వారికి దేశాన్ని ఇవ్వకూడదనే లక్ష్యంతో రాహుల్ ఉన్నారన్నారు. విశాల



భారతదేశంలో ప్రేమ అనే దుకాణం తెరిచి అన్ని జాతులు, మతాలకు సమాన అవకాశాలు ఇవ్వాలనేది రాహుల్ టార్గెట్ అన్నారు. దేశంలోని వనరులు, సంపద, ప్రభుత్వ రంగ సంస్థలు ఈ దేశ ప్రజలకే చెందాలని కాంగ్రెస్ పార్టీ ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతుందన్నారు. ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపిస్తేనే ఝార?ండ్ వనరులు రక్షించబడతాయని అన్నారు. ఈ దేశ సంపద జనాభా నిష్పత్తికి అనుగుణంగా పంపిణీ జరగాలి అంటే రాజ్యాంగాన్ని రక్షించుకొని ముందుకు పోవాలన్నారు. ఇది కేవలం ఇండియా కూటమితోనే సాధ్యమవుతుందన్నారు. ఏఐసీసీ నాయకులు గులాం అహమద్ మీర్, ఏఐసీసీ సెక్రటరీ సిరివెళ్ల ప్రసాద్, ఝార?ండ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రెసిడెంట్ కేశవ్ కమలేష్ మహతో, షహ నాజ్ అన్వర్, మైనారిటీ సెల్ అధ్యక్షులు తారీక్ అన్వర్, షకీల్ అహ్మద్ పాల్గొన్నారు.

# బిల్డప్ బాబు వేషాలెన్నో: వైఎస్ జగన్

**● చంద్రబాబు పబ్లిసిటీ స్టంట్‌పై వైఎస్ జగన్ ఫైర్ ● మాయ చేయడం, మభ్యపెట్టడం, మోసం చేయడం చంద్రబాబు నైజం ● చంద్రబాబు బిల్డప్.. ఎల్లో మీడియా డప్పాలు..సీప్లేన్ పర్యటన కూడా చంద్రబాబు వేషాల్లో ఒకటి ● ఎన్ని వేషాలు వేయాలో? అన్ని వేషాలు వేస్తాడు**

**తొలి అక్షరం/తాడేపల్లి: నవంబర్ 10 :**చంద్రబాబు మోసాలను వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎక్స్ వేదికగా ఎండగట్టారు. చంద్రబాబు గురించి చెప్పాలంటే, మాయ చేస్తాడు, మభ్యపెడతాడు, చివరకు ప్రజలను మోసం చేస్తాడు. దీనికోసం ఎన్ని వేషాలు వేయాలో అన్ని వేషాలూ వేస్తాడంటూ ఆయన ట్వీట్ చేశారు."తాజాగా విజయవాడ నుంచి శ్రీశైలం వరకూ సీ-ప్లేన్ ద్వారా చేసిన పర్యటన ఇలాంటిదే. సెల్‌ఫోన్ తానే కనిపెట్టానని, కంప్యూటర్లు కూడా తానే కనిపెట్టానని రెండు దశాబ్దాలుగా కబుర్లు చెప్తున్న చంద్రబాబు.. ఇప్పుడు సీ-ప్లేన్ మీద కూడా కహానీలు మొదలెట్టేశారు. దేశంలోనే తొలిసారి అన్నట్టుగా, మరెక్కడా లేనట్టుగా, సీ-ప్లేన్ నడిపితే చాలు రాష్ట్రాభివృద్ధి జరిగిపోయినట్టుగా బిల్డప్ ఇస్తున్నారు. చంద్రబాబు బిల్డప్, ఎల్లోమీడియా డప్పాలు చూస్తుంటే పిట్టలదొర డైలాగులు గుర్తుకు వస్తున్నాయి." అంటూ వైఎస్ జగన్ చురకలు అంటించారు."ఓ వైపు వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వంలో ప్రజల సంపదగా నిర్మిస్తూ సృష్టించిన మెడికల్ కాలేజీలు, పోర్టులను ప్రైవేటుపరం చేస్తూ, స్కాంలు చేస్తూ తన మనుషులకు




తెగనమ్ముతూ, మరోవైపు దీనిమీద ప్రజల్లో చర్చ జరగకూడదనే సీ-ప్లేన్‌తో అభివృద్ధి ఏదో జరిగిపోయినట్టుగా పబ్లిసిటీ స్టంట్లు చేస్తున్నారు" అని ఆయన దుయ్యబట్టారు.

## ముగిసిన జస్టిస్ చంద్రచూడ్ పదవీకాలం.. 51వ సీజేఐగా జస్టిస్ సంజీవ్ ఖన్నా



**తొలి అక్షరం/ఢిల్లీ:నవంబర్ 10 :** భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పదవీకాలం నేటితో ముగిసింది. దీంతో సుప్రీంకోర్టులో అత్యంత సీనియర్ న్యాయమూర్తి అయిన జస్టిస్ సంజీవ్ ఖన్నా..51వ భారత ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించేందుకు సిద్ధమ య్యారు. సోమవారం ఉదయం 10 గంటలకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయన తో ప్రమాణ స్వీకారం చేయిస్తా రు. రాష్ట్రపతి భవన్ ఇందుకు వేదిక కానుంది. ఎన్నికల బాండ్లు, ఆర్టికల్ 370 రద్దు వంటి చరిత్రాత్మక తీర్పులు వెలువరించిన ధర్మాసనాల్లో జస్టిస్ సంజీవ్ ఖన్నా కీలక భూమిక పోషిం చారు. **ఎవరినైనా నొప్పించి ఉంటే క్షమాపణలు కోరుతున్నా-జస్టిస్ డి.వై.చంద్రచూడ్...** ఢిల్లీలోని ప్రముఖ కుటుంబానికి చెందిన జస్టిస్ ఖన్నా.. ఢిల్లీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి దేవ్‌రాజ్ ఖన్నా కుమారుడు. దివంగత మాజీ న్యాయమూర్తి జస్టిస్ హెచ్.ఆర్.ఖన్నా సమీప బంధువు. 1960 మే 14న జన్మించిన జస్టిస్ సంజీవ్ ఖన్నా.. ఢిల్లీ విశ్వవిద్యాలయంలో న్యాయవిద్యను అభ్యసించారు. నేషనల్ లీగల్ సర్వీస్ అథారిటీకు ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా పనిచేశారు. ఢిల్లీ బార్ కౌన్సిల్‌లో 1983లో న్యాయవాదిగా నమోదు చేసుకున్న జస్టిస్ ఖన్నా.. తొలిరోజుల్లో తీస్‌హజారీ కాంప్లెక్సులోని జిల్లా కోర్టుల్లో ప్రాక్టీసు చేశారు. ఆదాయపన్ను శాఖ సీనియర్ స్టాండింగ్ కౌన్సిల్‌గా సుదీర్ఘకాలం కొనసాగారు. 2004లో ఢిల్లీ నేషనల్ క్యాపిటల్ టెర్రిటరీ స్టాండింగ్ కౌన్సిల్ (సివిల్)గా నియమితులయ్యారు. 2005లో ఢిల్లీ హైకోర్టు అదనపు జడ్జిగా నియమితులయ్యారు. ఆ మరుసటి ఏడాది శాశ్వత న్యాయమూర్తిగా బాధ్యతలు అందుకున్నారు. 2019 జనవరి 18న సుప్రీంకోర్టు న్యాయ మూర్తిగా పదోన్నతి పొందారు. నవంబర్ 11న సీజేఐగా బాధ్యతలు చేపట్టనున్న జస్టిస్ ఖన్నా.. 2025 మే 13 వరకు ఆ పదవిలో కొనసాగుతారు. ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమంటూ ఐదుగురు సభ్యుల సుప్రీం ధర్మాసనం ఇచ్చిన తీర్పులో జస్టిస్ ఖన్నా కూడా ఒకరు. కేంద్ర ప్రభుత్వం 370వ రాజ్యాంగ అధికరణం రద్దు చేయడాన్ని జస్టిస్ ఖన్నా సమర్థించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌లు సురక్షితమైనవని, బోగస్ ఓట్ల నిర్మూలనలో కీలక పాత్ర పోషించాయని జస్టిస్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం గతంలో తీర్పు వెలువరించింది. లోక్‌సభ ఎన్నికల వేళ ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు జస్టిస్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం తొలిసారి మధ్యంతర బెయిల్ ఇచ్చింది. పెండింగ్ కేసులు తగ్గించడం, సాధ్యమైనంత త్వరగా తీర్పులు ఇస్తారని పేరుంది.

## తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి



**తొలి అక్షరం/హైదరాబాద్:నవంబర్ 10 :**తెలంగాణలో తాము తీసుకువొచ్చిన సులభతర వాణిజ్య విధానాలతో పరిశ్రమల స్థాపనకు దేశంలో ఎక్కడా లేని అనుకూల వాతావరణం ఏర్పడిందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. మలేషియా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలకు హాజరైన శ్రీధర్ బాబు ఆదివారం నాడు కౌలాంలపూర్ లో అక్కడి పారిశ్రమిక వేత్తలతో సమావేశమయ్యారు. స్థానిక తెలంగాణా ఎన్నారైలు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. తమ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. మలేషియా-భారత్ ల మధ్య వాణిజ్య సంబంధాలు మరింత బలపడాలని తాము కోరుకుంటున్నట్టు వివరించారు. రెండు దేశాల సంస్కృతుల్లో అనేక సారూప్యతలు ఉన్నందున పరస్పర సహకారం మరింత తేలిక అవుతుందని శ్రీధర్ బాబు ఆకాంక్షించారు. పెట్టుబడులతో తమ దేశానికి వొచ్చే వారందరికి హైదరాబాద్ ఎంట్రీ పాయింట్ గా ఆహ్వానం పలుకుతోందని ఆయన వెల్లడించారు. డిసెంబర్‌లోగా తెలంగాణ సందర్శించేందుకు తాము ఏర్పాట్లు చేస్తున్నామని మలేషియా పారిశ్రామిక వేత్తలకు ఆహ్వానం పలికారు. అనూహ్య పరిస్థితుల్లో ప్రజాసేవలోకి వొచ్చిన తాను ప్రజాప్రతినిధిగా నవంబర్ 10 తో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న విషయం ఇక్కడి మిత్రులు చెప్పేదాక తనకు గుర్తు లేదని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఈ సందర్భంగా అభినందనలు తెలిపిన వారందరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు వెల్లడించారు. పార్టీలో ఎంతో ప్రాధాన్యతనిచ్చి తనను ప్రోత్సహిస్తూ వొచ్చిన సోనియా గాంధీ, రాహుల్ గాంధీల, మల్లిఖార్జున్ ఖర్గేలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని అన్నారు. మంత్రిగా నలుగురు ముఖ్యమంత్రులతో పనిచేసానని, వారంతా తన పట్ల ఎంతో అభిమానం కనబర్చారని తెలిపారు. ఇన్నేళ్లుగా తనను ఆదరిస్తున్న సహచరులకు, తన వెంట నిలిచిన ప్రజలకు మంత్రి శ్రీధర్‌బాబు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కుల గణన సర్వే

**- నిర్ణీత కాల పరిమితిలో సర్వేను పూర్తిచేయాలి: జడ్పీ సీఈఓ పురుషోత్తం**



**తొలి అక్షరం/నర్సింహులపేట,నవంబర్10:** సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ కుల గణన సర్వేకు ప్రజలు సహకరించాలని జెడ్పీ సీఈవో పురుషోత్తం,తొర్రూరు ఆర్డీవో గణేష్ కోరారు. ఆదివారం మండల కేంద్రంతో పాటు రామన్నగూడెం గ్రామంలో పర్యటించిన ఆయన క్షేత్రస్థాయిలో సర్వే వివరాలను పరిశీలించారు. సర్వే సిబ్బందిని వివరాలు అడిగి తెలుసు కున్నారు. నిర్ణీత కాలపరిమితిలో సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వేలో సేకరించిన సమాచారం ఆధారంగా అర్హులకు ప్రభుత్వ అభివృద్ధి,సంక్షేమ పథకాలు అందించడానికి దోహదపడుతుందని అన్నారు. ఆయన వెంట తహశీల్దార్ నాగరాజు, మండల పంచాయతీ అధికారి కిన్నర యాకయ్య, నర్సింహులపేట పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు కారోబార్ రమేష్. తదితరులు ఉన్నారు.

# 17న డిజిటల్ మీడియా సమావేశంకు తరలిరండి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో (సాంబ)నవంబర్ 10:** ఈ నెల 17న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరుగనున్న డిజిటల్ మీడియా జర్నలిస్ట్ ల సమావేశం కు వరంగల్ ఖమ్మం సూర్యాపేట భూపాల్ పల్లి మేడ్చల్ హైదరాబాద్ నిజామాబాద్ పలు జిల్లాల కెళ్ళి డిజిటల్ పాత్రికేయులు తప్పకుండ హాజరు కాగలరని,డిజిటల్ మీడియా ఆశా న్యూస్ వ్యవస్థాపకులు తాడూరి సంపత్ ప్రకటన లో కోరారు. జర్నలిస్ట్ ల సమస్యలపై పోరాడే సమయం ఆసన్నమైనది ప్రతి డిజిటల్, యూట్యూబ్, ఈ పేపర్ లో పని చేసే జర్నలిస్టకు అక్రిడేషన్,తో పాటు ఇండ్ల స్థలం,ఇల్లు ఇవ్వాలని జర్నలిస్ట్ ల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకుల నుండి 20లక్షల రుణం ఇవ్వాలని జర్నలిస్ట్ ల పిల్లలు కోసం ప్రయివేట్ స్కూల్ లో 50%రాయితీ ఇవ్వాలని ప్రతి జర్నలిస్ట్ కు ప్రయివేట్ హాస్పిటల్ లో కార్పొరేట్ వైద్యం అందించాలని, ప్రతి డిజిటల్ మీడియా జర్నలిస్ట్ ను జర్నలిస్ట్ గా గుర్తించాలని, చనిపోయిన జర్నలిస్ట్ ల కుటుంబాలకు డిజిటల్ మీడియా వ్యవస్థాపకులు తాడూరి సంపత్ పిలుపునిచ్చారు.

# డివిజన్ అగ్రి ఎంప్లాయిస్ యూనియన్ ఏక గ్రీవ ఎన్నిక.....

- **అధ్యక్షులుగా హనుమండ్ల రమేష్**
- **ఉపాధ్యక్షులుగా పెరుమాండ్ల రమేష్**

**తొలి అక్షరం/నెల్లికుదురు,నవంబర్ 10:** తొర్రూరు డివిజన్ అగ్రి ఎంప్లాయిస్ యూనియన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం యూనియన్ సభ్యులు సమావేశమైతొర్రూర్ అగ్రి యూనియన్ ఎంప్లాయిస్ అధ్యక్షుడిగా హనుమండ్ల రామ్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా పెరుమాండ్ల రమేష్, ప్రధాన కార్యదర్శిగా పాలగిన్నెల రవి, కోశాధికారిగా ఉంగరాల మధుసూదన్, సహాయ కార్యదర్శి తంగళ్ళపల్లి హరీష్ కొలిపాక రవితేజ, గౌరవ అధ్యక్షులుగా పున్నమి యాదగిరి, బాల్య శ్రీనివాస్ గౌడ్ ,తొర్రూరు అగ్రి ఎంప్లాయిస్ యూనియన్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు రాంరెడ్డి,ఉపాధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ. అగ్రిఎంప్లాయిస్ యూనియన్ ఉద్యోగుల సమస్యల సాధనకై కృషి చేయడంజరుగుతుందన్నారు. కమిటీకి సహకరించి సభ్యులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఆటో కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది

- **ప్రతిపక్షాల మాయమాటలు నమ్మి మోసపోవద్దు**
- **క్రమ శిక్షణతో రోడ్డు మీద ప్రయాణాలు జరపాలి**
- **కాకతీయ ఆటో డ్రైవర్స్ రాష్ట్ర యూనియన్ నూతన కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే నాయిని దిశా నిర్దేశం**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),నవంబర్10:** ఆటో కార్మికులకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని, కార్మికుల రక్షణ కోసం ముఖ్యమంత్రి, మంత్రివర్గం సంక్షేమ పథకాలలో చోటు కల్పిస్తున్నారని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం కాకతీయ ఆటో డ్రైవర్స్ రాష్ట్ర యూనియన్ నూతన కమిటీ ఎమ్మెల్యే ని క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.నూతన కమిటీ సభ్యులను ఎమ్మెల్యే నాయిని సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సంద్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....వరంగల్ మహా నగరంలో ప్రజా రవాణాలో ఆటోలది కీలక భూమిక పోషిస్తున్న క్రమంలో ఆటో డ్రైవర్ సోదరులు క్రమశిక్షణతో వాహనాలను నడపాలని అన్నారు. కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాలలో ఆటో డ్రైవర్ కార్మికులకు ప్రాధాన్యత కల్పిస్తామని ఎమ్మెల్యే అన్నారు.ప్రతిపక్షాలు ఆటో యూనియన్ నాయకులను,కార్మికులను తప్పుద్రోవ పట్టిస్తున్నారని కార్మిక సంఘాలు గమనించాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ అధ్యక్షులు,కమిటీ మెంబర్స్,సభ్యులు రాయికంటి రఘు,అంకుశ వలి, సయ్యద్ గౌస్,కుర్రి మధు,మహమ్మద్ మాసిన,జక్కుల శ్రీనివాస్, సిద్ది సదానందం,మర్రిపల్లి కుమారస్వామి, మహ్మద్ షఫీక్ అహ్మద్,భూక్యా రామకృష్ణ,బొట్ల వరప్రసాద్,పల్లపు కార్తీక్, గడ్డం విజయ్ కుమార్, యాదగిరి,చందర్,శోభన్ బాబు ,నరేష్,చింటూ,సతీష్, శ్రీను,మాకయ్య, శ్రీధర్, కారణాకర్, అనిల్,సురేష్,శివ,సంజీవ,సాంబరాజ్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా 70వ తెలంగాణ సీనియర్ బాల్ బ్యాడమెంట్ పోటీలు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),నవంబర్10:** హనుమకొండ జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో జరుగుతున్న 70వ తెలంగాణ సీనియర్ బాల్ బ్యాడమెంట్ 2024-25ఛాంపియన్ షిప్ కార్యక్రమంలో పాల్గొని విజేతలకు బహుమతులను ముఖ్య అతిథులుగా పాల్గొని అందించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...రాష్ట్రంలో నలుమూలల నుంచి పోటిల్లో పాల్గొనడానికి విచ్చేసిన క్రీడాకారులకు ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. మానసిక ఉల్లాసం,సంపూర్ణ ఆరోగ్యం క్రీడాల ద్వారా అలవాటు అవలభించుకోవాలని ఎమ్మెల్యే నాయిని కోరారు.భవిష్యత్ లో క్రీడాల్లో రాణించడం వలన ఉద్యోగ అవకాశలు కూడా ఉంటాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, క్రీడా కార్పొరేషన్ కి నిధులను కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు.ఈ సందర్భంగా పురుషుల బాల్ బ్యాడమెంట్ లో రంగారెడ్డి ప్రథమ స్థానం, హైదరాబాద్ రెండ వ స్థానం,వరంగల్ మూడవ స్థానం, మెదక్ నాలుగవ స్థానం సాధించగా బహుమతులు ప్రధానం చేశారు.ఎమ్మెల్యే ని టోర్నమెంట్ కమిటీ సభ్యులు, నిర్వహకులు ప్రత్యేకంగా సన్మానించి, మూమెంటో అందించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఓలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ అజీజ్ ఖాన్, స్టేడియం టోర్నమెంట్ చైర్మన్ రవీందర్ కుమార్, బీబీఎఫ్ఐ చీఫ్ అడ్వైసర్ శ్రీనివాస్,రావు,డిఎస్డిఓ అశోక్ కుమార్,కమలాకర్ రెడ్డి,రవీందర్ గౌడ్,విజయ్ ప్రసాద్ రెడ్డి,వివి రమణ,క్రీడాకారులు,కోచ్ లు, తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా టివైజెఎఫ్ యూనియన్ సమావేశం

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),నవంబర్10:**టివైజెఎఫ్ యూనియన్ సమావేశం నారాయణఖేడ్ పట్టణంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.టీవై జెఎఫ్ యూనియన్ తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నారాయణఖేడ్లో దాదాపుగా 50 మందికి పైగా టీవైజెఎఫ్ యూనియన్ లో చేరడం జరిగింది. అంతే కాకుండా టీవైజెఎఫ్ యూనియన్ అధ్యక్షులు తనుగుల జితేందర్ రావు యూనియన్ సభ్యులందరికీ హెల్త్ కార్డులు ఇళ్లస్థలాలు ప్రతి విషయంలో తన బాధ్యతగా తీసుకొని ప్రభుత్వానికి విన్నవిస్తానని తెలిపారు.అలాగే పట్లొల్ల సంజీవరెడ్డి ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో పాల్గొని విలేకరుల పట్ల చిన్నవిలేఖరులు పెద్ద విలేకరులు అని తేడా లేకుండా అందరికీ ఇళ్ల స్థలాలు హెల్త్ కార్డులు మా ప్రభుత్వం నుండి ఇప్పిస్తానని ప్రతి ఒక్క జర్నలిస్టు ఈ ప్రభుత్వంలో సానుకూలంగా సమస్యలన్నీ తీరుస్తామని తెలిపారు. అదేవిధంగా డిఎస్పి ఈ కార్యక్రమంలో పాల్గొని జర్నలిస్టులకు టివైజెఎఫ్ యూనియన్ కు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పట్లోళ్ల సంజీవరెడ్డి ఎమ్మెల్యే, డిఎస్పి, టివైజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు తనుగుల జితేందర్ రావు, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చాపల సత్యం,ఆందోల్ జనరల్ సెక్రెటరీ లోకేష్ పాల్గొన్నారు.




# ప్రజా యుద్ధానౌక గద్దరన్నా సాహిత్యం పుస్తకాలను ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),నవంబర్10:** హనుమకొండ గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ సమావేశ మందిరంలో ప్రొఫెసర్ వెంకట నారాయణ అధ్యక్షతన గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజా యుద్ధానౌక గద్దరన్నా సాహిత్యం (సామజిక,ఆర్థిక,రాజకీయ) నేపథ్యం పట్ల పాటల జీవఖని గద్దర్,తరగని గని గద్దర్,లష్కర్,అండర్ గ్రౌండ్ పుస్తకాలను సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి తో ముఖ్య అతిథులుగా పాల్గొని ఆవిష్కరణ చేసిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి.ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ....ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ...గద్దర్ సాహితి,సామజిక నేపథ్యం నేటి తరానికి ఒక నిలువుటద్దం గద్దర్ మాటైనా గద్దర్ పాటైనా ఏప్పుడు కూడా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కొరకే.కాంగ్రెస్ పార్టీ అధికారం రాకముందు భట్టి విక్రమార్క పాదయాత్రలో గద్దర్ ని పలుమార్లు కలిసిన.గద్దర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి లక్ష్య సాధన సంపూర్ణం చేసినప్పుడే వారికీ నిజమైన నివాళి.కుటుంబాన్ని విడిచి రోజులు,నెలల కొద్దీ ప్రజా యుద్ధానౌకగా బడుగు బలహీన ప్రజల కోసం శ్రమించిన గద్దర్ పుస్తక ఆవిష్కరణలో పాల్గొనడం చాలా సంతోషాన్నిస్తుంది.ఈ కార్యక్రమంలో సాహితివేత్తలు,గద్దర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా దైవ కృప అనాధ ఆశ్రమంలో పి. ధర్మేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు

- **ప్రతి ఒక్కరూ జన్మదిన వేడుకలు అనాధ పిల్లల వారి సమక్షంలో జరుపుకోవాలని జాతీయ అధ్యక్షులు మంగళపల్లి హుస్సేన్**




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో (సాంబ) నవంబర్ 10:** మహబూబాబాద్ జిల్లాలో ఆదివారం నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పి ధర్మేశ్వరరావు బర్త్డే వేడుకలు ఘనంగా దైవ కృప అనాధ ఆశ్రమంలో పిల్లల సమక్షంలో జరుపుకోవడం జరిగింది, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసులో కేక్ కట్ చేసి అనంతరం పిల్లలకు అరటి పండ్లు, బిస్కెట్స్,స్నాక్స్, ఇవ్వడం జరిగింది,ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు మంగళపల్లి హుస్సేన్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ పుట్టినరోజు వేడుకలు అనాధ పిల్లల సమక్షంలో జరుపుకోవడం ఎంతో ఆనందం ఇస్తుందని అన్నారు, పుట్టినరోజు వేడుకలు సందర్భంగా పిల్లలకు అనాథలకు వారికి ఆర్థిక సహాయం చేయడము అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం వారి చదువుకు అవసరం ఉన్నంత అందించాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పైన ఉందని ఉన్నారు ఈ కార్యక్రమంలో, జిల్లా జనరల్ సెక్రటరీ మురళి, కమిటీ సభ్యులు శ్రీరామ్ ప్రసాద్, బండమీది సంపత్, రాజశేఖర్, వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్, కేసముద్రం మండలం నవీను, ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ వాణి,స్నేహలత, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా నీలిమ, చంద్ర ప్రకాష్, మనీ ప్రకాష్, శశిధర్,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు,

# కేసముద్రం మండల ముస్లిం కమ్యూనిటీ హాల్ (షాదీఖానా) నిర్మాణ కమిటీ ఎన్నిక



**తొలి అక్షరం/కేసముద్రం,నవంబర్ 10:** కేసముద్రం మండలం లోని వివిధ గ్రామాల ముస్లింల మండల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కేసముద్రం మండల ముస్లిం కమ్యూనిటీ హాల్ (షాదీఖానా) నిర్మాణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీకి అధ్యక్షులుగా కేసముద్రం స్టేషన్ కు చెందిన షేక్ మొహమ్మద్ అలీ, ఉపాధ్యక్షులుగా కల్వల గ్రామానికి చెందిన యాకుబ్ పాషా, అర్పనపల్లి గ్రామానికి చెందిన షేక్ జాని టి.వి., ప్రధాన కార్యదర్శిగా పెనుగొండ గ్రామానికి చెందిన డా: షేక్ జావెద్, కార్యదర్శిగా ఉప్పరపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ అల్లావుద్దీన్ సహాయ కార్యదర్శిగా ఇంటికన్నె గ్రామానికి చెందిన డా: మహమ్మద్ తాజుద్దీన్, కోశాధికారిగా కేసముద్రం విలేజ్ గ్రామానికి చెందిన షేక్ అక్బర్, గౌరవ సలహాదారులుగా మహమ్మద్ జలాల్ షరీఫ్ కేసముద్రం స్టేషన్, మహమ్మద్ అమీరుద్దీన్ ఉప్పరపల్లి, షేక్ ఖాదర్ అర్పనపల్లి గారలను ఎన్నుకోవడం జరిగింది. మరియు కార్యవర్గ సభ్యులుగా కేసముద్రం స్టేషన్ గ్రామానికి చెందిన మహమ్మద్ రజాక్, షేక్ మహబూబ్, కేసముద్రం విలేజ్ గ్రామానికి చెందిన షేక్ యాకుబ్ పాష, షేక్ సర్వర్, షేక్ నాగుల్, పెనుగొండ గ్రామానికి చెందిన సయ్యద్ ఖాదర్ బాబా, అర్పనపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ మదార్, ఉప్పరపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ సలీం, ఇంటికన్నె గ్రామానికి చెందిన మహమ్మద్ అలీమ్, రంగాపురం గ్రామానికి చెందిన మహమ్మద్ అంకూస్, షేక్ అహ్మద్, కల్వల గ్రామానికి చెందిన మహమ్మద్ నాగుర్ మీరా, మహమూద్ పట్నం గ్రామానికి చెందిన డా: షేక్ బాషుమియా, కోరుకొండపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ రహీం పాష, మహ్మద్ సైదులు గారలను ఎన్నుకోవడం జరిగింది. మహ్మద్ హఫీజ్, షేక్ సర్వర్, షేక్ నయీం, మహ్మద్ గఫార్, షేక్ మైబు సుభాని, షేక్ జావిద్, మహ్మద్ మౌలానా, మహ్మద్ యాకుబ్ పాష, మహ్మద్ యాకుబ్ పాష, షేక్ నజీర్, మహ్మద్ అంకూస్, మహ్మద్ రహీంపాష, షేక్ ఇమాం, మహ్మద్ ఖాజా మొహినుద్దీన్, మహ్మద్ రహీం, మహ్మద్ ఖాజపాష, మజుహర్ పాష గార్లు పాల్గొన్నారు. సమావేశం అనంతరం అధ్యక్షునిగా ఎన్నికైన షేక్ మొహమ్మద్ అలీ గారికి సభ్యులందరు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆయిల్ పామ్ సాగుతో రైతులు ఆర్థికంగా బలపడతారు

- రాంచరణ్ ఇండస్ట్రీస్ జిఎం సతీష్ నారాయణ



**తొలి అక్షరం/చెన్నారావుపేట, నవంబర్ 10:** లింగాపురం గ్రామంలోని లోని రైతు పండుగ నరేందర్ ఆయిల్ ఫాం క్షేత్రం లో ఆద్వర్యం లో రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు. నిత్యం ఉపయోగించి వాటిలో ఆయిల్ ఫామ్ తప్పనిసరి అని ఆయిల్ పామ్ ప్రతి తినుబండారలో ఉపయోగిస్తారని దేశంలో ఆయిల్ ఫామ్ కొరత ఉందని మరియు ఎప్పటికీ తీరని లోటు అని జనాభా పెరుగుతున్న కొద్దీ ఆయిల్ ఫామ్ వినియోగం పెరుగుతుంది అందుకని దీని యొక్క డిమాండ్ ఎల్లవేళలా ఉంటుందని తెలియజేయడం జరిగినది మిగతా పంటలతో పోలిస్తే ఆయిల్ పామ్ విపరీత వాతావరణ పరిస్థితులను తట్టుకోగలదు మరియు కోతుల బెడద పశువుల బెడద ఉండదు. ఏ పంటకు లేనివిధంగా ఆయిల్ పంప్ పంటకి 1993 చట్టం ప్రకారం కొనుగోలు చేయడం జరుగుతుంది కొత్తగా వేసే రైతులు అప్లికేషన్ తీసుకోవడంజరుగుతుంది మొక్కలు వేసుకునే రైతులు 90 శాతం సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది అలాగే మూడు సంవత్సరాల పాటు అంతర్ పంటలకు గాను సబ్సిడీ ఉంటుందని మూడు సంవత్సరాలు అంతర్ పంటలు వేసుకోవచ్చు ఈ కార్యక్రమం లో రైతులతో కలిసి అధికారులు ఆయిల్ పామ్ తోటను పరిశీలించి రైతు అవలంబిస్తున్న విధానాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం లో రైతుల సమస్యలను అడిగి కొత్తగా ఆయిల్ సాగు కు ప్రభుత్వం ప్రోత్సాహకాలను వివరించారు .ఈ కార్యక్రమం లో ఉద్యాన అధికారి తరుణ్ ఫీల్డ్ ఆఫీసర్ బాదావత్ వినోద్ కుమార్, దేవరాజ్,తదితరులు రైతులు పాల్గొన్నారు.

# ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలి



**తొలి అక్షరం/చెన్నారావుపేట, నవంబర్ 10:** చెన్నారావుపేట మండలం లోని ఖాదర్ పేట గ్రామంలో కుటుంబ సర్వేను జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి గ్రామాన్ని సందర్శించి ఇంటింటికి జరుగుతున్న కుటుంబ సర్వేను పరిశీలించారు. అనంతరం అధికారులతో కలిసి ఎనిమరేటర్ లు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణనా కుటుంబ సర్వేను పారదర్శకంగా చేపట్టాలని అధికారులతో కలిసి సమగ్ర కుటుంబ సర్వేలు పరిశీలించి విజయవంతం చేయాలని అన్నారు సర్వే జరిగే సమయం సంబంధిత ప్రజలకు ముందుగానే తెలిసేలా ప్రచారం చేయాలనీ కలెక్టర్ అధికారులకు సూచించారు సర్వే కాలం లో ప్రతి కుటుంబం దగ్గర సంపూర్ణంగా వివరాలను ఎటువంటి పొరపాట్లు లేకుండా ప్రజల నుంచి సేకరించిన వివరాలను ఎప్పటికప్పుడు తప్పులు లేకుండా ఆన్లైన్లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు సర్వే పట్ల ప్రజలకు ఉన్న అపోహాలను తొలగిస్తూ అవగాహన కనిపించాలని ఈ సర్వ కారణంగా ఎటువంటి ప్రభుత్వ పథకాలు కట్ కావనీ గ్రామ ప్రజలకు తెలియజేయాలని సర్వే సంబంధిత వివరాలు సక్రమంగా నమోదు చేయాలని కలెక్టర్ అన్నారు ఏ ఒక్క ఇంటిని వదలకుండా సర్వే నిర్వహించాలని ఎటువంటి సమస్య తలెత్తినా వెంటనే పై అధికారులకు ఎన్ని మారేటర్లు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఫణి కుమార్ మండల అభివృద్ధి అధికారి నల్ల శ్రీవాణి పంచాయితీ కార్యదర్శి నాసం వీరన్న గ్రామ ప్రజలు నెలుగొండ సూరయ్య చెవ్వ రవి తదితరులు పాల్గొన్నారు.

# కోటగుళ్ళు శిల్ప సంపద అద్భుతం

- సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రెటరీ గుండా శ్రీనివాస్
- కోటగుళ్ళులో సింగరేణి పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక యాత్ర



**తొలి అక్షరం, గణపురం:నవంబర్ 10:** కాకతీయుల శిల్ప సంపద ఎంతో అద్భుతమని సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రెటరీ గుండా శ్రీనివాస్ అన్నారు ఆదివారం సింగరేణి పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక యాత్ర కార్యక్రమంలో భాగంగా కోటగుళ్లను సందర్శించారు. మొదట విద్యార్థులకు ఆలయ విశిష్టతను ఉపాధ్యాయ బృందం వివరించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గుండా శ్రీనివాస్ మాట్లాడుతూ రామప్పను పోలిన విధంగా కోటగుళ్ల శిల్ప సంపద ఉందని ఇక్కడ ప్రాకార ఆలయాలు ఎంతో అద్భుతం అన్నారు. కాకతీయుల కట్టడాలపై అవగాహన కల్పించేందుకే విద్యార్థులకు సాంస్కృతిక యాత్ర నిర్వహించడంజరుగుతున్నరు. అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు ఈ కార్యక్రమంలో కే మారుతి పర్సనల్ మేనేజర్ సింగరేణి భూపాలపల్లి ఏరియా కె మారుతి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీరాణి భూపాలపల్లి సింగరేణి ఉపాధ్యాయ బృందం స్కౌట్ సిబ్బంది పాల్గొన్నారు.

# తాత వెంకటేశ్వర్లు భౌతికయానికి నివాళులర్పించిన వివిధ పార్టీల నాయకులు





**తొలి అక్షరం,తిరుమలాయపాలెం,నవంబర్ 10:** మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన తాత వెంకటేశ్వర్లు 78 సంవత్సరాలు శనివారం రాత్రి ఆకస్మికంగా మృతి చెందడంతో మృతి వార్త తెలుసుకున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాత మధుసూదన్ మమతా హాస్పిటల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ తాత వెంకట బాబు పిండిప్రోలు మాజీ సర్పంచ్ అంగడి వీరస్వామి మాజీ ఎంపీటీసీ పులిగుజ్జు వెంకటేశ్వర్లు సొసైటీ వైస్ చైర్మన్ చామకూర్ రాజు తాత రవీందర్ టిఆర్ఎస్ యూత్ నాయకులు చామకూరి శరత్ చామకూరి వెంకట్ విద్య కమిటీ చైర్మన్ పప్పుల ప్రసాద్ గౌతమీ విద్యాసంస్థల అధినేత కాంపాటి బాబురావు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరరావు దమ్మాయిగూడెం మాజీ సర్పంచ్ కూసు అప్పారావు పులు గుజ్జు వెంకటస్వామి రాయల రాజా ఎడ్లపల్లి నవీన్ టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పరిక పల్లి శేఖర్ చామకూరు కిరణ్ గుర్రం అనిల్ తాత ప్రసాద్ తాత సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గోట్లకొండ లంబాడి తండాల్లో మెరిసిన వకీల్ సాబ్ (న్యాయవాది) మాలోతు వెంకన్న జాదవ్

**తొలిఅక్షరం/నెక్కొండ ,నవంబర్ 10:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల శివారు అజ్మీర మంగ్యతండా గ్రామపంచాయతీ మామిడి తోట తండాకు చెందిన మాలోతు. వెంకన్న జాదవ్ కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీలో యల్, యల్, బి పూర్తిచేసుకుని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జి తో న్యావాదిగా ప్రమాణస్వీకారం చేసినాడు. ఇటు చదువుకుంటూ రాజకీయంగా కీలకశీల పాత్ర పోషిస్తున్నాడు. తల్లిదండ్రులు మాలోతు. అమ్మి- దల్ సింగ్ నాయక్ కూలి పని చేసుకుంటూ మాలోతు వెంకన్నను చదువుపించినారు. మాలోత్ వెంకన్న తన తల్లిదండ్రులు పడుతున్నటువంటి కష్టాలను కన్నీరు చూసి కష్టపడి న్యాయవాదిగా విజయం సాధించినాడు. వెంకన్న తల్లిదండ్రుల పరిస్థితి రెక్కలాడితే డొక్కా నిండని పరిస్థితి. బాల్యం నుండి మాలోతు. వెంకన్న నాయక్ రెడ్ల వాడలో ఉన్న గవర్నమెంట్ స్కూల్లో 7వ,తరగతి వరకు చదివినాడు. ఆ తర్వాత విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్లో పదవ తరగతి ఉత్తీర్ణత సాధించి స్కూల్ టాపర్ గా నిలిచినాడు. ఆ తర్వాత పై చదువుల కొరకు హనుమకొండ లో ఉన్నటువంటి హనుమకొండ లో ఉన్నటువంటి త్రిశూల్ జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి ఫస్ట్ క్లాస్ ఉత్తీర్ణత సాధించినాడు. ఆ తర్వాత ఎంసెట్ ఎగ్జామ్ రాసి ర్యాంకు సాధించి రంగారెడ్డి జిల్లాలో ఉన్న. మల్లారెడ్డి కాలేజీలో సీటు సాధించినాడు. అదే కాలేజీలో. ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఆఫ్ ఇంజనీరింగ్ లో బీటెక్ పూర్తి చేసినాడు. ఆ తర్వాత పీజీసెట్ ఎగ్జామ్ రాసి కాకతీయ యూనివర్సిటీ వరంగల్ పీజీ మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్ సీటు సాధించినాడు. ఇలా చదువుకుంటానే ఎన్నో రకాలైన సోషల్ ఆక్టివిటీస్ చేస్తున్నాడు. గిరిజన సమస్యల మీద నిరంతరం పోరాటం చేస్తున్నారు. ఏ గిరిజన బాలిక మీద అయినా అత్యాచారం జరిగిన అఘయిత్యం జరిగిన మర్డర్లు జరిగిన గ్యాంగ్ రేప్లు జరిగిన ప్రశ్నించడంలో ముందంజ ఉండేవారు. తన చేస్తున్న పోరాటాన్ని చూసి యల్, హెచ్, పీ, యస్ జాతీయ ప్రెసిడెంట్ జాటోతు కిషన్ నాయక్ మరియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్ కలిసి ఉమ్మడి వరంగల్ జిల్లా యల్, హెచ్, పీ, యస్ అధ్యక్షులుగా నిర్ణయించడం జరిగింది. గిరిజనల పట్ల ప్రశ్నిస్తూనే తమ గ్రామ సమస్యల మీద చూపించేవారు. అప్పుడు ఉన్నటువంటి బి, ఆర్, యస్, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మరియు నెక్కొండ పార్టీ అధ్యక్షులు సంఘాన్ని.సూరన్న కలిసి నెక్కొండ మండల పార్టీ ఉపాధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగింది. ఇటు రాజకీయంగా ఎక్కడ అన్యాయం జరిగినా పై అధికారుల దృష్టికి తీసుకెళ్తూ న్యాయం కోసం పోరాటం చేసేవారు. గిరిజన బిడ్డల సమస్యలు తెలుసు కాబట్టి గిరిజనులు సమస్య తరపున వచ్చే కేసు లను ఉచితంగా వకాలాత్ చేస్తానని చెప్పడం జరిగింది. ఇందుకు తండా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మాలోతు.వెంకన్న జాదవ్ మాట్లాడుతూ గిరిజన బిడ్డలు వివిధ రంగాలతో పాటు చాలామంది న్యావాదిగా తయారు కావాలి అని చెప్పడం జరిగింది. తన వంతు సలహా సూచనలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పడం జరిగింది.



# ఇస్లావత్ తండా పాఠశాల బోర్డా లేకా ఇంకేమైనా నా ...

- ఇదేనా ఇప్పుడున్న అభివృద్ధిలో భాగం...
- ఇకనైనా పరిశీలించండి ఎంఈఓ ..




**తొలి అక్షరం/తిరుమలాయపాలెం, నవంబర్ 10:** ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం ఇస్లావత్ తండ గ్రామపంచాయతీ పరిధిలో ప్రాథమిక ఉన్నత పాఠశాల గేటు వద్ద బోర్డు తిరగల మరగలుగా ఉన్నది ఇటీ విషయాన్ని మండల విద్యాధికారి మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఇతర ఉపాధ్యాయులు పట్టించుకోవటం లేదు గత కొన్ని నెలల నుండి ఈ బోర్డ్ లో తప్పులు తడకలతో ఉన్నది కావున దీన్ని సవరించి తక్షణమే బోర్డ్ ఏర్పాటు చేయాలని గ్రామపంచాయతీ నుండి గ్రామ విద్యార్థులు గ్రామ ప్రజలు గ్రామ భావి భారత పౌరులు అందరు కూడా అడుగుతున్నారు.

# మానవత్వం చాటుకున్న రాహుల్ నాయుడు



**తొలి అక్షరం/కురవి,నవంబర్ 10:** రేపు తన పుట్టినరోజు సందర్భంగా నిరుపేద కుటుంబానికి సహాయం.. కురవి మండలం కందికొండ గ్రామంలో దివ్యాంగబాలికకు వీల్ చైర్ ఇవ్వడంతోపాటు, వైద్యచికిత్సల కోసం రూ. 5వేల ఆర్థికసహాయం, కుటుంబం కోసం అరక్వింటా బియ్యం అందజేసిన రాహుల్ నాయుడు..మంచిమనసున్న రాహూల్ నాయుడు..., మీరు నిండునూరేళ్ళు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని చేతులెత్తి దండంపెట్టి, ఆశీస్సులు అందజేసిన బాలిక కుటుంబసభ్యులు, కందికొండ ప్రజలు...

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేత

- ప్రైవేట్ హాస్టల్ సభ్యులు మీకు అండంగా ఉంటారు
- ప్రైవేట్ హాస్టల్ అసోసియేషన్ మాజీ గౌరవ అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్



**తొలి అక్షరం/హనుమకొండ, నవంబర్ 10:** హన్మకొండ రంగంపేట్ లో స్వర ప్రైవేట్ హాస్టల్ యజమాని బొక్క ప్రభాకర్ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబానికి అండగా నిలబడుతూ.. నగరంలోని ప్రైవేట్ హాస్టల్ సభ్యులు అందరు బాధిత కుటుంబనికి భరోసగా రూ. 36,000/- ఆర్థిక సాయం అందించారు. ప్రవేట్ హాస్టల్ అసోసియేషన్ మాజీ గౌరవ అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ జీవనోపాది కోసం రంగంపేట్ లో ప్రవైట్ హాస్టల్ నడిపిస్తున్న ప్రభాకర్ అనారోగ్య సమస్యతో బాధపడుతూ ఇటీవల మృతి చెందడం బాధాకరమని, వారి కుటుంబానికి ప్రవేట్ హాస్టల్ సభ్యులు అందరు ఎల్లవేళలా అండదండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ 11వ, డివిజన్ ప్రెసిడెంట్, ప్రైవేట్ హాస్టల్ సభ్యులు సింగారపు సంగీత్, గొర్రె కృష్ణ, పెండ్యాల సదానందం, పత్రి సాంబయ్య, బొక్క సుజిత్, శ్రీకాంత్, చరణ్, తిరుపతి గౌడ్, సుజిత్ పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో ఉర్దూ జర్నలిస్ట్ యూనియన్ ,TUWJU, ID కార్డుల పంపిణీ కార్యక్రమం...





**తొలి అక్షరం/కరీంనగర్, నవంబర్ 10:** తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ కరీంనగర్ ఐడీ కార్డుల పంపిణీ కార్యక్రమం విజయవంతం తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ సభ్యులకు గుర్తింపు కార్డులను విజయవంతంగా పంపిణీ చేసినందుకు సంతోషిస్తున్నాము. ఉర్దూ పాత్రికేయుల పాత్రను గుర్తించడంలో మరియు వారి ముఖ్యమైన పనిని కొనసాగించడంలో ఈ సంఘటన ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది.ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో మీడియా, జర్నలిజం రంగాలకు చెందిన ప్రముఖులు, వివిధ వార్తా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ గుర్తింపు కార్డులు వృత్తిపరమైన గుర్తింపు మాత్రమే కాకుండా తెలంగాణలోని ఉర్దూ జర్నలిస్టుల రక్షణ, సమగ్రత మరియు గుర్తింపుకు నిబద్ధత కూడా.ఈ ఈవెంట్‌కు సహకరించిన ప్రతి ఒక్కరికీ మరియు ముఖ్యంగా మా కమ్యూనిటీలలోని ముఖ్యమైన సమస్యలపై నివేదించడం కొనసాగించే మా కష్టపడి పనిచేసే జర్నలిస్టులకు మేము ప్రగాఢ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ముందుకు వెళుతున్నప్పుడు, తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులందరికీ మా మద్దతు మరియు వనరులను మరింత బలోపేతం చేయాలని మేము భావిస్తున్నాము. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నిసార అహ్మద్, జనరల్ సెక్రెటరీ సయ్యద్ అజ్గర్ హుస్సేన్, షాకీర్ సమద్, రసూల్, రియాజ్ పటేల్, అల్తాఫ్ అలీ, డాక్టర్ రెహమాన్, రజాక్ భాయ్, అలీముద్దీన్, నదీమ్ అహ్మద్ అలీ, ఫయాజ్, ఆతిఫ్, సభ్యులు అందరూ పాల్గొన్నారు.

## స్కూల్ గేమ్స్ ఫెడరేషన్‌లో జాతీయ స్థాయికి ఎంపికైన అక్షర విద్యార్థిని



**తొలి అక్షరం/రామడుగు,నవంబర్ 10:** జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కరాటే అండర్ 14 మహిళల 22 కేజీల విభాగములో జాతీయ స్థాయి కి అక్షర హై స్కూల్ విద్యార్థిని కమటం అద్వైత ఎంపియ్యింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నిన్న విద్యార్థిని నిపులగుచ్ఛముతో అభినందించారు. ఆటలతో పాటు చదువులో ముందుండాలని మాట్లాడారు.జాతీయస్థాయికి ఎంపికైన అద్వైత కు ఎమ్మెల్యే రెండువేయిల రూపాయలను ప్రోత్సాహకంగా అందించారు. కరస్పాండెంట్ మినుకుల మునీందర్,డైరెక్టర్ మినుకుల రాధ,కరాటే మాస్టర్ రాజుతల్లిదండ్రులుపాల్గొన్నారు.

## సదర్‌ను అధికారికంగా చేస్తున్నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు...

**● మొట్ట మొదటి సారిగా రాష్ట్ర మంతా చేసుకుంటున్నారు ● కరీంనగర్ సదర్‌లో పాల్గొన్న రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**తొలి అక్షరం/కరీంనగర్, నవంబర్ 10 :** కేవలం హైదరాబాద్ కే పరిమితమైన సదర్ పండుగ ను రాష్ట్ర పండుగగా జరుపుతున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామని రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ అన్నారు.కోతిరాంపూర్ లో జరిగిన కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు.రాబోయే రోజుల్లో ఇంకా ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తామని ఇది ట్రయల్ మాత్రమే అని అన్నారు. ఇది కేవలం యాదవులకే కాదు దీంట్లో అందరూ భాగస్వాములవుతారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మెనేని రోహిత్ రావు,చర్ల పద్మ యాదవ్,స్థానిక కార్పొరేటర్ ఐలేందర్ యాదవ్,మహేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# వృద్ధుల పింఛల్లో నయా వంచన చూపిస్తున్న పోస్ట్ మ్యాన్‌లు

**● వృద్ధుల పింఛన్లు 16 రూపాయలు నొక్కేస్తున్న పోస్ట్ ఆఫీసర్లు ● అడుగుతే పింఛన్ కట్ చేస్తామని బెదిరింపులు ● ఒక్కొక్క పోస్ట్ మాన్ కు రెండు లేదా మూడు ఊర్లలో పింఛన్ల పంపిణీ ● ఈ లెక్కన చూస్తే ఒక సంవత్సరంలో పోస్ట్మాన్ ల ఆముదాన్ని ఎంతో? ● వృద్ధులకు ఇచ్చే డబ్బులను తినడం ఎంతవరకు న్యాయం? ● బహిరంగంగానే చర్చించుకుంటున్న పింఛన్దారులు ● రాజకీయ నాయకులు,కలెక్టర్ దీనిపైన శ్రద్ధ పెట్టాలని కోరుకుంటున్నారు**




**తొలి అక్షరం/నరసింహుల పేట, నవంబర్ 10:** తెలంగాణ రాష్ట్రంలో వృద్ధులకు,వితంతువులకు, వికలాంగులకు రాష్ట్ర ప్రభుత్వం 2016 ,3016 చొప్పున డబ్బులు ఇవ్వడం జరుగుతుంది. ఈ డబ్బులను పోస్ట్ ఆఫీసర్ల ద్వారా ఆయా గ్రామాలలో వృద్ధాప్య పింఛన్లు ఇవ్వడం జరుగుతుంది. కానీ దీనినే ఆసరాగా చేసుకొని పోస్ట్ ఆఫీసర్లు డబ్బు దండుకుంటున్నారు. ఒక్కొక్క పోస్ట్ ఆఫీస్ ఆఫీసర్లు ఒకటి లేదా రెండు,మూడు ఊర్లలో పింఛన్లు ఇవ్వడానికి అవకాశం కల్పించారు. ఇక్కడే అసలు కథ మొదలవుతుంది.

### అసలు కథ ఇక్కడే మొదలవుతుంది

ఒక్కొక్క గ్రామంలో 300 నుంచి 500 మందికి పింఛన్లు ఇవ్వడం జరుగుతుంది. అయితే పైన ఇవ్వాల్సిన 16 రూపాయలను ఇవ్వకుండా పోస్ట్ ఆఫీసర్లు వాళ్ల జేబులో వేసుకుంటున్నారు. 2000 రూపాయలు చేతిలో పెట్టి 16 రూపాయలు ఇయ్యకుండా వాళ్ళ జేబులో వేసుకుంటే పైన ఇవ్వాల్సిన ?16 రూపాయలు ఇవ్వండి అని అడుగుతే మీ పింఛన్ కట్ చేస్తాము, బాగా మాట్లాడుతున్నవేంది అని బెదిరింపులకు గురి చేస్తున్నారు. వృద్ధులకు,వితంతువులకు ఇవ్వాల్సిన పింఛన్లు 16 రూపాయలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఏమైనా అంటే చిల్లర తెచ్చుకోపో ఇస్తా,తెగ రుబాబుగా మాట్లాడుతున్నావ్ ఏంది అని బెదిరిస్తున్నారని వృద్దులు బాధపడుతున్నారు. 2000 రూపాయల సరిపోవా ఒక 16 రూపాయలతోనే బిల్డింగ్ కడతావా అంటూ మాట్లాడుతున్నారని పెన్షన్ దారులు బాధపడుతున్నారు. ముందుకొచ్చి మాట్లాడదామంటే ఎక్కడ మా పింఛన్ రాకుండా చేస్తారని భయంతో ఇబ్బంది పడుతున్నామయ్యా అని చెప్పుకు వస్తున్నారు. ఈ విధంగా చూసుకుంటూ పోతే ఒక పోస్ట్ మాన్ సంవత్సరానికి ఆదాయం ఎంత ఉండొచ్చు మీరే ఆలోచించండి.1000ల16=16000రూపాయలు అవుతుంది. ఈ లెక్కను చూసుకుంటే ఒక పోస్ట్ మాన్ ఆదాయం పింఛన్ల మీదనే ఒక సంవత్సరానికి ఎంత వస్తుందో ఆలోచించవలసిన అవసరం ఎంతైనా ఉంది. వీటికి తోడు ఉపాధి హామీ పథకంలో డబ్బులు సైతం కూలీలకు పోస్ట్ ఆఫీస్ నుంచి మంజూరు చేయడం జరుగుతుంది. వీళ్ళ నుంచి అంతో ఇంతో కమిషన్లు కూడా తీసుకున్నట్టు అక్కడక్కడ కూలీలు బహిరంగంగానే చెబుతున్నారు.

### పోస్ట్ ఆఫీసర్ల పైన నిఘా ఎక్కడ?

ప్రభుత్వం నుంచి వచ్చే పింఛన్లు పోస్ట్మాన్ సిబ్బంది ఇయ్యాల్సిన డబ్బులు ఇవ్వకుండా 16 రూపాయలు వెనకేసుకొని,అడిగిన వాళ్ళని బెదిరింపులకు గురిచేస్తున్న వారిపైన అధికారులు ఎందుకు ఎందుకు చర్య తీసుకోలేకపోతున్నారు. రాజకీయ నాయకులు సైతం దీని గురించి ఆలోచించాలని ముసలి వాళ్లు, వితంతువులు వేడుకుంటున్నారు. 16 రూపాయల లో ఏముందిలే అనుకుంటే పొరపాటు. ఆ 16 రూ.లు లె అని చిన్నచూపు చూస్తే పొరపాటు. ఈ విధంగా వ్యవహరిస్తున్న పోస్ట్ ఆఫీసర్ల పైన పై అధికారులు అలాగే లోకల్ ఎమ్మెల్యే సైతం నిఘ పెట్టి అందరికీ డబ్బులు వచ్చే విధంగా చూడాలని పింఛన్దారులు కోరుకుంటున్నారు.

# సాగులో లేని భూములకు రైతుబంధు నిలిపివేయాలి.!

**● రైతుబంధు లబ్ధిదారుల ధ్రువీకరణలో రెవిన్యూ అధికారుల పాత్రపై ప్రభుత్వం విచారణ చేయాలి ● ఎన్‌హెచ్‌ఆర్‌సి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గంట హరీష్ కుమార్ విజ్ఞప్తి**

**తొలి అక్షరం/మహబూబాబాద్ నవంబర్ 10:** గత ప్రభుత్వం వ్యవసాయదారులకు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతుబంధు పథకం అవినీతి అక్రమార్కుల చేతిలోకి పోయిందని, కోట్లాది రూపాయల ప్రభుత్వ ప్రజాధనం దుర్వినియోగం అయిందని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గంట హరీష్ కుమార్ అన్నారు. అన్నదాతలైన రైతులను ఆదుకోవాలనే సదుద్దేశంతో గత ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు. కానీ నిజమైన వ్యవసాయ సాగు భూములకు కాకుండా వ్యవసాయానికి ఉపయోగపడని, సాగుబాటుకు పనికిరాని భూములకు రైతుబంధు పథకం లబ్ధి చేకూరేలా కొంతమంది అవినీతి అక్రమార్కులు అధికారులతో కుమ్మక్కై ప్రభుత్వ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆయన అన్నారు. గుట్టలు, శిఖాలు, రాళ్ల రప్పలు ఉన్నటువంటి బోడు భూములకు రెవెన్యూ అధికారులు, ఉద్యోగులు తప్పుడు ధ్రువీకరణలు ఇచ్చి రైతుబంధు పథకాన్ని నిర్వీర్యం చేసి కోట్లాది ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడానికి కారకులయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నగరాలలో, పట్టణాలలో వ్యవసాయానికి ఉపయోగపడని భూములకు కూడా రైతుబంధు ఇచ్చారని ఇందులో వ్యవసాయం అంటే తెలియని పెద్ద పెద్ద కుబేరులు రైతుబంధు పథకాన్ని లబ్ధి పొందారని ఆయన అన్నారు. ఈ విషయంలో రేవంత్ రెడ్డి సర్కార్ రైతుబంధు పథకం ద్వారా దుర్వినియోగం అయి అక్రమంగా లబ్ధి పొందిన లబ్ధిదారుల నుండి ప్రజాధనాన్ని



రికవరీ చేయడానికి ప్రత్యేకంగా విచారణ కమిటీని ఏర్పాటు చేసి దోషులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అక్రమంగా పట్టాలు ఇచ్చి సాగుబాటుకు ఉపయోగపడని భూములను వ్యవసాయ భూములుగా నిర్ధారించిన రెవెన్యూ అధికారులపై కూడా చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆధ్వర్యంలో త్వరలో రైతుబంధు ప్రజాధనం దుర్వినియోగంపై ప్రతి జిల్లా కేంద్రంలో మేధోమథన కార్యక్రమం చేపట్టుటకు తగు కార్యచరణ రూపొందిస్తున్నామని అన్నారు. అవినీతి అక్రమార్కులను సమాజంలో దోషులుగా చూపించడానికి మా సంస్థ ఇప్పటికే అనేక కార్యక్రమాలు చేపట్టిందని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ ప్రజాధనాన్ని కాపాడడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# మండలంలో ఆ "అధికారిని" ఉన్నట్టా..లేనట్టా..?

**తొలి అక్షరం/నర్సింహులపేట,నవంబర్10:** ఆమె మండలంలోని ప్రధాన శాఖకు ఉన్నతాధికారి.ఆ అధికారిని ఫైల్ పైన సంతకం పెడితే గానీ.. కీలక సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. అధికారిని సంతకం కొరకు ప్రతిరోజూ ఎంతో మంది ఎదురు చూస్తూ ఉంటారు.మండలంలోని అధికారుల పనితీరును కూడా పర్యవేక్షించే బాధ్యత ఆ అధికారి నిదే.. అయితే ఇన్ని కీలక బాధ్యతలు నిర్వర్తించాల్సిన ఆ అధికారిని మాత్రం అసలు ఉద్యోగంలో ఉన్నట్టా.. ఉంటే ఎందుకు పాల్గొనడం లేదని..ఒకవేల విధులకు మౌనంగానే ఉంటున్నారా..? అసలు ఏం జరుగుతుందనే.. విషయంపై మండలంలో చర్చగా మారింది. నర్సింహులపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి గత కొంత కాలంగా మండలంపై పర్యవేక్షణ కొరవడిందని ఎలాంటి కార్యక్రమాల్లో పాల్గొనకుండా ఉంటున్నట్లు తెలుస్తోంది.రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలి కాలంలో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సామాజిక,ఆర్థిక,విద్య,రాజకీయ కుల గణన సర్వే నిర్వహిస్తుండగా.. ఆదివారం తొర్రూరు ఆర్డీఓ గణేష్ మండలానికి రాగా అందుబాటులో లేదని తెలిసింది.వివిధ జిల్లా అధికారులు పరిశీలకు వస్తున్నా..ఆమె మాత్రం ఉండడం లేదనే విమర్శలు అధికారులు బాహ్యాంటంగానే చర్చించుకుంటున్నారు.ఇట్టి




కార్యక్రమాలను పర్యవేక్షించాల్సిన అధికారి రాకపోవడంతో ఆమె బాధ్యతలు కూడా మండల పంచాయతీ అధికారులే నిర్వహిస్తూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుస్తోంది.కుల గణన సర్వే పరిశీలనకు వచ్చిన జడ్పీ సీఈఓ పురుషోత్తం కూడా ఆ అధికారిపై రహస్యంగా వివరాలను ఆరా తీసినట్లు తెలుస్తోంది.ఏది ఏమైనా మండలానికి ఇలాంటి అధికారిని నియమించడం సరికాదనే రాజకీయ విమర్శలు వస్తున్నాయి.గతంలో ఉన్న మండలాధికారి సక్రమంగా విధులు నిర్వహించి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించి ప్రజా ప్రతినిధులతో మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్నారని కానీ ఇలాంటి వారితో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు అభివృద్ధిలో వెనుకబడతాయని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.దీనిపై ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలనిపలు సంఘాల నాయకులు మండల ప్రజలు కోరుతున్నారు.

# మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవి గిరిజన నాయకుడు గుగులోత్ సురేష్ నాయక్‌కి ఇవ్వాలి

**● గిరిజన సంక్షేమ సంఘం తిరుమలాయపాలెం మండల అధ్యక్షులు అశోక్ నాయక్ ● విద్యార్థి,నిరుద్యోగ,గిరిజనుల సమస్యల మీద పోరాడిన యువకుడు గుగులోత్ సురేష్ నాయక్ ● మారుమూల గిరిజన తండాలో జన్మించిన సురేష్ నాయక్**



తొలి అక్షరం/తిరుమలాయపాలెం, నవంబర్ 10: మండలంలోని బచ్చోడు తండాకి చెందిన సురేష్ నాయక్ కి మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా అవకాశం ఇవ్వాలని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటీ శ్రీనివాస్ రెడ్డి,ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి గారికి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి,చావా శివరామకృష్ణ మండల నాయకులు బెల్లం శ్రీనివాస్,మాజీ ఎంపిపి బోడ మంగీలాల్ నాయక్ గారినీ గిరిజన సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు అశోక్ నాయక్ కోరుకుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రజల్లో చైతన్య పెంపొందించే విధంగా అయన నిరంతరంగా శ్రమిస్తున్నారనీ ఉన్నత విద్యను అభ్యసించిన ఆయనకీ అవకాశం ఇవ్వాలని కోరారు. విద్య: మండల పరిధిలోని బచ్చోడు తండా మారుమూల గిరిజన తండా కీ చెందిన నిరుపేద కుటుంబంలో జన్మించిన గుగులోత్ సురేష్ నాయక్.తన ప్రాదమిక విద్యను స్థానికంగా పదవ తరగతి వరకూ బచ్చోడు ఉన్నత పాఠశాలలో, ఇంటర్మీడియట్ విద్యను స్థానిక పిండీప్రోలు జూనియర్ కళాశాలలో, డిగ్రీ విద్యను ఖమ్మం లోనీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పూర్తి చేసి పిజీ ఉన్నత విద్యను వరంగల్ లోనీ కాకతీయ విశ్వవిద్యాలయంలో పూర్తి చేశాడు.రాజకీయ నేపథ్యం:నిరుపేద గిరిజన కుటుంబంలో జన్మించిన గుగులోత్ సురేష్ నాయక్ చిన్న వయస్సులోనే కుటుంబ కష్టాలు,తండాల్లోని నిరుపేద ప్రజల పడుతున్న అవస్థలు ప్రభావితం చేశాయి.కమ్యూనిస్టు ప్రభావిత ప్రాంతమైన పిండీప్రోలు గ్రామంలోనీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివే దశలోనే పోరాట పటిమను అలవర్చుకున్నాడు. పిడీయస్యు విద్యార్థి సంఘం నుండి మొదలైన పోరాటం నేటి వరకు నిరాటంకంగా కొనసాగుతుంది.ప్రభుత్వ డిగ్రీ కళాశాల అయిన ఎస్ఆర్బిజీఎన్ఆర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ విభాగంలో పనీ చేసాడు. ఉన్నత విద్య కోసం వరంగల్ లోని కాకతీయ యూనివర్సిటీలో చేరిన అనంతరం కాంగ్రెస్ పార్టీ ఎన్ఎస్యుఐ విభాగం లో చేరి కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ప్రతి కార్యక్రమంలోనూ ఉత్సుకతతో పాల్గొని యూనివర్సిటీ కమిటీలో ప్రముఖ పాత్రను పోషించాడు.రాష్ట్రంలో నిరుద్యోగుల సమస్యలపై పోరాటం,మారుమూల గిరిజన తండాల్లో తిరిగి ప్రజలకు సమాచార హక్కు చట్టం వంటి అంశాలపై సామాజిక కార్యకర్తగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.అధికార టిఆర్ఎస్ పార్టీకీ వ్యతిరేకంగా అనేక కార్యక్రమాలు నిర్వహించి పోలీసు కేసులను ఎదుర్కొన్నారు. ఖమ్మం జిల్లా గిరిజన సంక్షేమ సంఘం కోఆర్డినేటర్ గా గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరంగా పోరాడి గిరిజన ప్రజల్లో చైతన్య పెంపొందించే విధంగా కృషి చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అవిశ్రాంతంగా సురేష్ నాయక్ కృషి చేశారన్నారు.

# అబద్ధాలు మాట్లాడితే నాలుక కోసేస్తాం...

**● పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణపై నిరాధార ఆరోపణలు తగవు ● డబ్బులు తీసుకున్నట్లు నిరూపించకపోతే పరువునష్టం దావా వేస్తాం ● మైనంపల్లిని చూస్తేనే బిఆర్ఎస్ కు వణుకు పుడుతోంది ● ప్రజల్లో ఆదరణ కొల్పోతున్నమన్న భయం పట్టుకున్నది ● కబ్జా చేసిన వారే కబ్జాకోరులు అని విమర్శించడం సిగ్గుగా లేదా ● త్వరలోనే మీ పుంగిలు పగలడం ఖాయం ● మరోసారి కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను విమర్శిస్తే ఖబర్దార్ ● పట్టణ సిద్ధిపేట కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తుఇమామ్**



తొలి అక్షరం/సిద్ధిపేట, నవంబర్ 10 : కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలపై అబద్ధాలు మాట్లాడి ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తే బిఆర్ఎస్ నాయకుల నాలుక కోసేస్తామని పట్టణ సిద్ధిపేట కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తుఇమామ్ హెచ్చరించారు. సిద్ధిపేటలో ఆదివారం పట్టణ సిద్ధిపేట కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తుఇమామ్ మాట్లాడుతూ సిద్ధిపేట నియోజవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణపై పర్సంటేజీలు డబ్బులు తీసుకుంటున్నారు అని అబద్ధపు అవాస్తవు మాటలు మాట్లాడటం బిఆర్ఎస్ నాయకులు రాజనర్సు పూజల చిన్న పాల సాయిరాం బ్రహ్మం లకు తగదని మరోసారి ఎలాంటి మాటలు మాట్లాడితే బాగుండదు అని అన్నారు. మా నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ పర్సెంటేజీలు తీసుకున్నారని నిరూపించాలి అని దానిపై బహిరంగ చర్చకు సిద్ధమా అని అన్నారు. లేకపోతే మీ అందరిపై పరువూ నష్ట దావా వేస్తామని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తామని అన్నారు. సిద్ధిపేటలో మైనంపల్లి హనుమంతరావు వస్తుంటేనే బిఆర్ఎస్ నాయకులకు వణుకు పుడుతుంది అని అన్నారు. సిద్ధిపేటలో బిఆర్ఎస్ నాయకులు ప్రజలలో ఆదరణ కోల్పోతున్నామని భయం పట్టుకున్నది అని అన్నారు. సిద్ధిపేటలో అతిపెద్ద కబ్జా కోరుడు రాజనర్సు కొండం సంపత్ రెడ్డి మా రెడ్డి రవీందర్ రెడ్డి ఇతరులు ఉన్నారని వారందరి చిట్టా త్వరలోనే బయటపెడతామని అన్నారు. కబ్జాకోరుడే కబ్జాలు చేశారని మాట్లాడడం సిగ్గుగా అనిపించలేదా అని అన్నారు. సిద్ధిపేట చుట్టుపక్కల ఎవరు ఎన్ని కబ్జామ్ చేశారో చిట్టా తన దగ్గర ఉందని అన్నారు. నోరు ఉంది కదా అని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే బాగుండదని మరోసారి మాట్లాడే ముందు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని అన్నారు. త్వరలోనే ఎవరి పుంగిలు పగులుతాయో చూసుకుందామని అన్నారు. మరోసారి కాంగ్రెస్ పార్టీ నాయకులపై కార్యకర్తలపై ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడితే ఇక ఊరుకునేది లేదని మీ సంగతి తేలుస్తామంటూ హెచ్చరించారు. నంగునూరు మండల అధ్యక్షులు తప్పెట శంకర్ పట్టణ ప్రధాన కార్యదర్శి కేదారి మధు యువజన పట్టణ అధ్యక్షులు గయాజుద్దీన్. పరశురాములు నజ్జు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞాన సృష్టి డా. బిఆర్, అంబేత్కర్ జ్ఞాన మాలకు ముఖ్యతిథిగా కౌన్సిలర్ నాగయ్య పల్లి సుజాత శ్రీనివాస్



తొలి అక్షరం/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,నవంబర్ 10:మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కీసర మండలం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యం జరిగే బాబాసాహెబ్ కు ప్రతి ఆదివారం పూల మాల కార్యక్రమం జరుగుతుంది, ఈ 146వ పూల మాల కార్యక్రమానికి దమ్మాయిగూడ మున్సిపాలిటీ 2వ వార్డు కౌన్సిలర్ నాగయ్య పల్లి సుజాత శ్రీనివాస్ ముఖ్య అతిధిగా హాజరై డాక్టర్ బి, ఆర్, అంబేత్కర్ కు పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించి శక్తిని తెచ్చుకొని గొప్పగా జై భీమ్ లు చెప్పారు, అనంతరం ఈ దంపతులకు సంఘం నుండి అంబేత్కర్ చిత్ర పటం ప్రధానం చేసి షాల్వతో సత్కరించారు, ఈ కార్యక్రమానికి సంఘం అధ్యక్షుడు కొమ్ము సుదర్శన్, అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధి కౌన్సిలర్ సుజాత శ్రీనివాస్ మాట్లాడుతు యువత స్వసక్తితో ముందుకు వెళ్లాలని అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని, మహిళలు రాజకీయం తో పాటు అన్ని రంగ్గాల్లో ముందు ఉండాలని, అలాగే అంబేత్కర్ గురించి నాకు తెలిసిన చిన్న మాట చెప్పా దాలుసుకున్న ఆ రోజుల్లో అంబేత్కర్ రాత్రి 3గం వరకు చదివే వరటా అలాగే పార్లమెంటకు / గ్రంధాలయం కు అందరికంటే ముందు వెళ్లే వారట అలా ఐతేనే ఈ రోజు మనం ఇంత గొప్పగా ఉన్నాము అని యువతకు సూచించారు.కీసర మండల అంబేద్కర్ సంఘం కార్యదర్శి తుడుం శ్రీనివాస్,ఉపాధ్యక్షులు బక్కని కుమార్, పారుణంది వేణుగోపాల్, కోశాధికారి కానుకుంట శ్యామ్ కుమార్,సంయుక్త కార్యదర్శి మొరుగు నవీన్ కుమార్, కట్ట శంకరయ్య, కంచేమిది సంతోష్,చినింగని ఆనందరావు కీసర గ్రామ మాజీ వార్డు సభ్యులు శీలం మల్లెష్, కీసర గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు చినింగని బాల్ రాజ్, రిపోర్టర్ కర్రె గణేష్, రామరం రమేష్ దమ్మాయిగూడ బీఎస్పీ అధ్యక్షులు సిరూపంగి యాదగిరి, పులే అంబేద్కర్ ఆలోచన కమిటీ అధ్యక్షులు గంధమలా నరసింహ, 18 వ వార్డు బిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్, ధనరాజ్ , 2వ వార్డు ప్రెసిడెంట్ ఏ కన్నయ్య, మాజీ ఉపాధ్యక్షులు బంటు శ్రీనివాస్ , పండుగ రాజలింగం, రిపోర్టర్ తుడుం బలకృష్ణ ప్రవీణ్ , దయానంద్, మహేష్ కుమార్, సతీష్ కుమార్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయంతం చేశారు.

# రాచకొండ డిసిపి కరుణాకర్‌కు సన్మానం చేసిన మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్



తొలి అక్షరం/హుజూరాబాద్, నవంబర్ 10 : ఆదివారము రోజు కమలాపూర్ మండల్ ఉప్పల్ గ్రామములో రాచకొండ డిసిపి స్పెషల్ బ్రాంచ్ కరుణాకర్ మరియు హైదరాబాద్ చర్చ్ ఫాదర్ రాజ్ బేల లను హుజురాబాద్ డివిజన్ మజీద్ ఈద్గా అండ్ కబ్రిస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షుల అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఆధ్వర్యంలో శాల్వాలతో మరియు పుష్పగుచ్చాలు ఇచ్చి వారి గ్రామానికి వచ్చిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి మంచి స్థాయిలో హొదాలో ఉన్నందుకు వారికి మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అందరం అన్న తమ్ముల్లాగా కలిసి మెలిసి గంగా జమున తహజీబ్ లాగా ఉండాలని వారు ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండల పరిషత్ మాజీ కో ఆప్షన్ నెంబర్ సయ్యద్ ముజీబ్ హుస్సేన్ మైనార్టీ నాయకులు మొహమ్మద్ మురాద్ హుస్సేన్ మహమ్మద్ సల్మాన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో పలు కార్యక్రమాలకు హాజరైన తెలంగాణ ఉర్దూ అకాడమీ చైర్మన్...



తొలి అక్షరం/కరీంనగర్, నవంబర్ 10 : తెలంగాణ ఉర్దూ అకాడమీ చైర్మన్ తహేర్ బీన్ హందన్, నిన్న కరీంనగర్ నగరానికి తోలి సారిగా ఒక ప్రైవేట్ కార్యక్రమానికి ఉర్దూ (ముషాయిరా) కు వచ్చిన సందర్భంగా ఈరోజు కాంగ్రెస్ నాయకులు సమద్ నవాబ్ అబ్బాయి పెళ్ళి కి ముందు రోజూ వారి ఇంటికి రావడం జరిగింది ఈ సందర్భంగా వారికి జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్ పక్షాన శాలువాతో సన్మానించడం జరిగింది. సన్మానించిన వారిలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ చైర్మన్ షేక్ అక్బర్ ఆలీ, సమద్ నవాబ్, నెహల్ అహ్మద్, లాయిక్ ఖాద్రీ, మొహమ్మద్ ఇర్ఫాన్, మొహమ్మద్ కలిముద్దీన్, తది తరులు ఉన్నారు.

## మున్నూరు కాపులలో గుడాడి కాపులను చేర్చవద్దు

**● మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు బొడ్డు సదానందం**



తొలి అక్షరం/టేకుమట్ల,నవంబర్ 10: టేకుమట్ల మండలం మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు బొడ్డు సదానందం ఆధ్వర్యంలో రాష్ట్రంలో జరుగుతున్న కుల గణన అధికారులకు తెలియజేయునది ఏమనగాలి గుడాడి కాపులు కూడా మున్నూరు కాపుల మని కుల గణన అధికారులకు తెలుపుతున్నారని తెలిసి, పై అధికారుల ఆదేశానుసారం గుడాడి కాపులు మున్నూరు కాపులు కాదని తెలియపరుస్తున్నాము, గుడాడి కాపులు ఆర్థికంగా ఎదిగి ఓసి జాబితాలో ఉన్నారు. పై చదువులోనూ ముందంజలో ఉన్నారు, కాబట్టి మున్నూరు కాపులకు రావాల్సిన ఉద్యోగాలు గుడాడి కాపులకు వచ్చే అవకాశం ఉన్నది,కాబట్టి మున్నూరు కాపులలో గుడాడి గుడాడి కాపులను చేర్చవద్దని కులగలన అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాము. మాజీ ఎంపీటీసీ ఆది సునీత రఘు,మాజీ సర్పంచ్ మోతే రాజమౌళి, దావు రఘు పాల్గొన్నారు.

## జనసైన్యం దినపత్రిక పోటీల్లో గెలిచిన వారికి బహుమతులు ప్రధానం చేసిన సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి...



తొలి అక్షరం/కరీంనగర్, నవంబర్ 10: జనసైన్యం దినపత్రిక ఆధ్వర్యంలో నిర్వహించిన పలు పోటీల్లో గెలుపొందిన వారికి నిర్వహించిన బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమంలో పాల్గొని బహుమతులు అందజేసిన సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, బిఆర్ఎస్ మాజీ మ్యూనిసిపల్ మేయర్ రవీందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో భారీ పేలుడు

తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 10:

హైదరాబాద్‌లోని జూబ్లీ హిల్స్ రోడ్ నంబర్ –1లో ఆదివారం ఉదయం భారీ ప్రమాదం జరిగిందిన స్పైసీ కిచెన్ రెస్టారెంట్ గ్యాస్ సిలిండర్ లీక్ అయి భారీ పేలుడు సంభవించినట్టుగా అనుమానిస్తున్నారు.పేలుడు దాటికి గోడ కూలి సమీపంలోని బస్తీలో రాళ్లు ఎగిరిపడ్డాయి. అక్కడి ఇండ్లల్లో సామగ్రి చెల్లాచెదురు అయ్యాయి. ఈ ఘటనలో బాలికకు గాయాలయ్యాయని స్థానికులు చెప్తున్నారు. పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.భారీ ప్రమాదం జరగడంతో మంటలతో పాటు తీవ్రమైన పొగలు అలుముకున్నాయి. ఏం జరుగుతుందో తెలియక బస్తీ వాసులు ఆందోళన చెందారు. కొందరు భయంతో పరుగులు తీశారు. ఫైర్ సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలను ఆర్పేశారు.